

ఆత్మార్పణ దినంగా పాటించాలి: కలెక్టర్

కాకినాడ: ఈ నెల 15వ తేదీన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ దినంగా పాటించాలని కలెక్టర్ షాన్‌మోహన్ గురువారం ఓ ప్రకటనలో అధికారులను ఆదేశించారు. జిల్లా, మండల, గ్రామ, నియోజకవర్గాల స్థాయిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలు, చిత్రపటాలకు పులమాలలు అలంకరించి ఆయన నిరుపమాన త్యాగ నిరతికి కృతజ్ఞతాపూర్వకంగా నివాళులు అర్పించాలని తెలిపారు. అలాగే పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని సూచించారు. జిల్లా బిసి సంక్షేమం, సాధికారత అధికారి, డిఇఒ, ఇంటర్మీడియేట్ విద్యాధికారి, కళాశాల విద్య ప్రాంతీయ సంచాల కులు, జడ్‌పి సిఇఒ, మున్సిపల్ కమిషనర్లు సముచిత రీతిలో నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

ఉద్యోగ భద్రత కరువు..!

-అందని కనీస వేతనాలు, సంక్షేమం

-ఇబ్బందుల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

-పట్టించుకోని ప్రభుత్వం, యంత్రాంగం



ప్రజాశక్తి – కాకినాడ ప్రతినిధి

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు ఏళ్ళు గడుస్తున్నా తీరడం లేదు. పదోన్నతులు లేక, ఉద్యోగ భద్రత కరువై, కనీస వేతనాలు ఇవ్వక, రాజకీయ ఒత్తిళ్లు ఎక్కువై తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కూటమి సర్కారు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని సిబ్బంది కోరుతున్నారు.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్‌ఆర్‌జిఎ)లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 50 మంది ఎపిఒలు, 20 మంది ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ (ఇసి), 20 మంది జూనియర్ ఇంజినీర్లు (జెఇ), 160 మంది టెక్నికల్ అసిస్టెంట్స్ (టిఎ), 130 మంది కంప్యూటర్ ఆపరేటర్లు(సిఒ), 1060 మంది ఫీల్డ్ అసిస్టెంట్స్ (ఎఫ్‌ఎ)లు గత 18 ఏళ్లుగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో అంకితభావంతో పని చేస్తున్నారు. గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి పనుల గుర్తింపు, అడిగిన వారందరికీ పని కల్పించడం, ప్రతి కుటుంబానికి 100 రోజుల పని ఇవ్వడం, మస్టర్ల నమోదు పర్యవేక్షణ, సకాలంలో వేతనాలు మంజూరు చేయించడం వంటి విషయాల్లో వీరు పాత్ర వహిస్తారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జిల్లాలో సుమారు 6.92 లక్షల జాబ్ కార్డులుండగా 48 వేల శ్రమ శక్తి సంఘాలున్నాయి.

ఉద్యోగున్నతులు ఏవీ?

గ్రామీణాభివృద్ధి మాతృ శాఖలో అనేక ఏళ్లుగా ఉపాధి హామీ ఉద్యోగులు పని చేస్తున్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు గత ప్రభుత్వం పిఆర్‌సి ప్రకారం 23 శాతం జీతాలు పెంచక పోగా, ఉద్యోగున్నతులు కూడా కల్పించలేదు. దీంతో ఉద్యోగులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కూటమి ప్రభుత్వంపై గంపెడు ఆశలు పెట్టు కున్నారు. 2014- 2019 మధ్య టిడిపి పాలనలో అప్పటి పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ ఫీల్డ్ అసిస్టెంట్ నుంచి ఎపిడి దాకా ఉద్యోగున్నతులు కల్పించారు. ఎపిఒలకు అడిషనల్ పీడీలుగా ఉద్యోగున్నతులు కల్పించారు. 20 శాతం వేతనాలు కూడా పెంచారు. అయితే గత వైసిపి ఐదేళ్ల పాలనాకాలంలో ఎవరికీ ఎటువంటి ఉద్యోగున్నతులు కల్పించలేదు. దీంతో సిబ్బంది తీవ్ర నిరాశతో ఉన్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సిఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నారు. దీంతో ఈ ఉద్యోగులు గంపెడాశలు పెట్టుకున్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి ప్రకారం 23 శాతం జీతాలు పెంచడంతోపాటు ఫీల్డ్ అసిస్టెంట్ నుంచి ఎపిడి, అడిషనల్ పీడీ వరకూ ఉద్యోగున్నతులు కల్పించాల్సి ఉంది. అలాగే అన్ని క్యాడర్ల ఉద్యోగులకు గ్రేడ్ ఫిక్సేషన్ చేయాల్సి ఉంది.

వేతనాలు అరకొర

దాదాపు 18 ఏళ్లుగా పనిచేస్తున్న వీరందరికీ కనీస వేతనాలు అందడం లేదు. ప్రభుత్వపరంగా కల్పించాల్సిన సౌకర్యాలు అందడం లేదు. చాలీచాలని జీతాలతో కాలం వెళ్ల దీస్తున్నారు. పెరిగిన ధరలతో పోల్చుకుంటే కుటుంబ నిర్వహణ కష్టంగా మారిందని వాపోతున్నారు. ఎప్పటికైనా ప్రభుత్వం తమను గుర్తించి, కనీ స వేతనాలు ఇస్తుందని, సౌకర్యాలు కల్పిస్తుందని అంతా ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జాబ్ చార్ట్ లేకపోవడంతో వెట్టి చాకిరీ చేయాల్సిన దుస్థితి నెలకొందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివిధ హోదాలలో పని చేస్తున్న ఉపాధి హామీ సిబ్బంది విశేష కృషి కారణంగా సమకూరుతున్న మెటీరియల్ నిధులతో పెద్దఎత్తున మౌలిక వసతుల కల్పన సాధ్యమవుతోంది. ఈ నేపథ్యంలో పథకాన్ని ముందుకు తీసుకుని వెళ్లడంలో విశేషంగా కృషి చేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు అందజేయడంతో పాటు, ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఇఎస్‌ఐ సౌకర్యాలు, రాజకీయ వేధింపుల నుంచి విముక్తి కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ఐసిడిఎస్ పీడీ ప్రవీణకు వినతి పత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి – కాకినాడ

జిల్లాలోని 9 ప్రాజెక్టుల పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల సమస్యలను పరిష్కరించాలని యూనియన్ నాయకులు కోరారు. గురువారం ఐసిడిఎస్ పీడీ ప్రవీణకు యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.పద్మావతి, ఇ.చంద్రావతి మాట్లాడు తూ హెల్పర్లకు ఉద్యోగోన్నతులు ఇవ్వాలని, రిటైర్ అయిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, కొంతమంది ఆయాలు, టీచర్ లకు అకౌంట్ ప్రాబ్లెమ్ వలన నెల తరబడి పెండింగ్‌లో వేతనాలు ఉన్నాయని, వాటిని వెంటనే ఇవ్వాలని, కూరగాయల బిల్లు మెనూ పెంచాలని, కాకినాడ అర్బన్ లో రవాణా ఛార్జీలు ఇవ్వాలని, సామర్లకోట, కాకినాడ రూరల్, కరప, గొల్లప్రోలు, జగ్గంపేట మండలాలలో అంగన్‌వాడీలను పెన్షన్ పథకం నుంచి తొలగించాలని కోరారు. దీర్ఘకాలికంగా ఉన్న అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై పీడీ స్పందిస్తూ తన పరిధిలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని, తన పరిధిలో లేని సమస్యలను కలెక్టర్ నోటీసులో పెడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నీరజ, విజయ, వీరవేణి, తులసి, ధనలక్ష్మి, సునీత, ఎస్తేరురాణి పాల్గొన్నారు.

27వ రోజుకు జీడిపిక్కల కార్మికుల నిరసన



27 వ రోజు సంఖ్యను చూపుతూ నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి – ఏలేశ్వరం

మూసివేసిన ఫ్యాక్టరీని తెరిపించాలని కోరుతూ చిన్నంపేట జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికులు చేపట్టిన నిరసన గురువారం నాటికి 27వ రోజుకు చేరుకుంది. కార్మికులకు సిపిఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు మానుకొండ లచ్చబాబు, జిల్లా కార్యదర్శి ఎ.అర్జున రావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్టుబడిదారులు నిరంతరం శ్రమను దోచుకుని లాభాలు పొందిన తరువాత కార్మికులను రోడ్డున పడేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తూ యాజమా న్యాలకు అనుకూలంగా చట్టాలు తీసుకురావడం వల్లే ఇటువంటి ఘటనలు చోటు చేసుకుంటున్నా యన్నారు. జీడిపిక్కల ఫ్యాక్టరీని మూసివేసి 409 మందికి కార్మికుల ఉపాధి లేకుండా చేసినా ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదన్నారు. ఎలాంటి నోటీసులు లేకుండా చట్ట వ్యతిరేకంగా ఫ్యాక్టరీని మూసివేయడం అన్యాయమన్నారు. తక్షణమే ఫ్యాక్టరీ తెరిపించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు, కార్మిక నాయకులు అనిశెట్టి వీరబాబు, చక్రధర్, గోవిందు, ఆది, రవి, వీరబాబు, అన్నపూర్ణ, దేవి, చంటి తదితరులు పాల్గొన్నారు.

నీటి సంఘాల ఎన్నికలకు సిద్ధం కావాలి: యనమల

ప్రజాశక్తి – తుని

నీటి సంఘాల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మండల సభాపక్ష నేత యనమల రామకృష్ణుడు పిలుపునిచ్చారు. గురువారం తేటగుంట టిడిపి కార్యాలయంలో తొండంగి, కోటనందూరు, తుని రూరల్, తుని పట్టణ నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రైతాంగం కష్ట సుఖాల్లో పాలుపంచుకుని, ప్రభుత్వ చేయూతతో అన్నదాతకు అండగా ఉండేవారికి నీటి సంఘాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రైతుల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల రైతులకు నేరుగా అందించడంలో వీరి కీలకపాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, ఎస్ఎస్ఎల్.రాజు, ఇనుగంటి సత్యనారాయణ, గాడి రాజబాబు, అంకారెడ్డి రమేష్, దంతులూరి శ్రీనివాసరాజు, కుర్రా వెంకట రమణ, కొయ్యా కేశవ్, కుసుమంచి సత్యనారాయణ, మల్ల గణేష్, కుక్కడపు బాలాజీ, అరిగెల నర్సింహమూర్తి పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న యనమల



అయ్యన్నను అభినందిస్తున్న చిరంజీవిని కుమారి

మడ అడవులపై పరిశోధనకు డాక్టరేట్

ప్రజాశక్తి – కాకినాడ

మడ అడవులపై చేసిన పరిశోధనకు ఐడియల్ డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర విభాగధిపతి యండమూరి అయ్యన్నకు ఆదికవి నన్నయ యునివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఐడియల్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ పి.చిరంజీవిని కుమారి అయ్యన్నకు డాక్టరేట్ రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మడ అడవులలో నీటి నాణ్యత, జీవశాస్త్రం అను అంశంపై చేసిన పరిశోధనకు అయన్న డాక్టరేట్ పొందారన్నారు. కాకినాడ బే, మడ అడవులలో నీటి నాణ్యత, జూప్లాంక్టన్ యొక్క ఆవశ్యకత, కాలానుగుణంగా చేపల లభ్యత తదితర విషయాలపై అయ్యన్న పరిశోధనలు చేశారన్నారు. డాక్టరేట్ అందుకున్న యండ మూరి అయ్యన్నకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.సత్యనారాయణ, అకడమిక్ డైరెక్టర్ ఎం.రంజిత్, కళాశాల అధ్యాపకులు ఎంఎ .సయ్యద్, డాక్టర్ జి.స్టీవెన్‌రాజు, వి.నాగేశ్వర రావు, కె.రాజేంద్రకుమార్, ఎన్.శంకర్‌ప్రసాద్, జి. రాజు, డి.విశ్వనాధరాజు, వైఆర్‌ఎల్. చౌదరి, బి.బాల సుబ్రహ్మణ్యం, మహమ్మద్ ఆలీ, దుర్గా భవాని, కళ్యాణి, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు

భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు

ప్రజాశక్తి – యంత్రాంగం

సామర్లకోట గ్రామాల్లో భూ వివాదాల సత్వర పరిష్కారానికే రెవెన్యూ గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఎ నిమ్మకాయల చిన్నరాజప్ప అన్నారు. మండలంలోని ఉండూరు, వల్లూరు, మామిళ్ళదొడ్డి గ్రామాలకు సంబంధించి గ్రామ సభను ఉండూరు గ్రామంలో నిర్వహించారు. తహశీల్దార్ కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆయన మాట్లాడారు. గ్రామ సభల్లో వచ్చిన ఫిర్యాదులకు పారదర్శకంగా పరిష్కారం చూపాలన్నారు. ఈ సభలో ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, ఎంపిడిఒ కాదా హిమమహేశ్వరి, డిటి పద్మావతి, ఇఒపిఆర్‌డి భైరవమూర్తి, మండల సర్వేయర్ సీతారామాచార్యులు, పంచాయతీ కార్యదర్శి బల్లియ్యకాపు, రైతులు పాల్గొన్నారు. **కాజులూరు** గ్రామ సభలతో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తహశీల్దార్ శివకుమార్ అన్నారు. గురువారం మండలంలోని పల్లిపాలెం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి గ్రామ సభలు దోహదం చేస్తాయన్నారు. సరిహద్దుల సమస్యకు రైతులు పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అప్పటికీ పరిష్కారం కాకపోతే న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చునని అన్నారు. ఈ సభలో మండల సర్వేయర్ మూర్తి, విఆర్‌ఒలు జె.రాధాకృష్ణ, కాలా సత్యనారాయణ, కాజులూరు దేవాదాయ శాఖ అధికారి కొప్పుల వేణుగోపాల్, గ్రామ సర్వేయర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. **పెద్దాపురం** మండలంలోని దివిలి పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి పాల్గొని మాట్లాడారు. గ్రామ సభలో ప్రజల నుంచి 9 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ సభలో మాజీ సర్పంచ్ కొత్తెం వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ గ్రామంలో కమ్యూనిటీ స్థలం ఆక్రమణకు గురై అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, గ్రామ హైస్కూలుకు సంబంధించిన భూమికి అక్రమంగా ఇచ్చిన పాస్‌బుక్‌ను రద్దు చేయాలని, 3.23 ఎకరాల భూదాన భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని, పల్లాలమ్మ మాన్యంలో ఇల్లు నిర్మించుకున్న వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ సభలో ఆర్ఐ కె.వెంకటరమణ, విఆర్ఒ అప్పారావు, టిడిపి నాయకులు పూడి శ్రీను, జట్ల నాగభూషణం, పంటగొలుసుల పెద్దరాఘవ, కటకం రాజా, గెడ్డా వెంకటరావు పాల్గొన్నారు.



కాజులూరులో అర్జీలను స్వీకరిస్తున్న అధికారులు



సామర్లకోటలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

4వ రోజుకు మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి – సామర్లకోట, పెద్దాపురం

తమ సమస్యలను పరిష్కరించాలంటూ మున్సిపల్ ఇంజినీరింగ్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు గురువారం కాటన్ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం నాటికి 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు ఉండవల్లి రామరాజు మాట్లాడారు. 4 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం, అధికారులు ముందుకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల న్నారు. తమ డిమాండ్ల సాధనకు ప్రభుత్వం దిగి రాకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి పులపకూరి రామకృష్ణ, ఉప కార్యదర్శి కాటంరెడ్డి ఏసు, కోశాధికారి నక్క రత్నరాజు, ఇంజ నీరింగ్ కార్మికుల సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పెద్దాపురం మున్సి పల్ ఇంజినీరింగ్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. యుటి ఎఫ్ నాయకులు సమ్మె శిబిరం వద్దకు వచ్చి ఇంజినీరింగ్ కార్మికుల సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన కోర్కెలను ఆమోదించి సమ్మె ను విరమింప చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు జి.ప్రభాకర్‌వర్మ, బిజె.కన్నడి, బి.అనంతరావు, వివిఆర్.సీతా రామయ్య, కె.సూరిబాబు, కె.నూకరాజు, ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయ కులు సుంకర నాగేశ్వరరావు, కెవి.రమణ, ఎ. రామకృష్ణ, స్వామి, భద్రరావు, సాయికృష్ణ, భాస్కర్, శివ, సతీష్, సత్తిరాజు, శ్రీను పాల్గొన్నారు.



సామర్లకోటలో కాటన్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

14 నుంచి నీటి సంఘాల ఎన్నికలు

ప్రజాశక్తి – తాళరేవు, పెద్దాపురం

ఈనెల 14వ తేదీ ఉదయం 8 గంటలకు మండలంలోని నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు నిర్వహించనున్నట్లు తాళ్లరేవు తహశీల్దార్ పి.త్రినాధరావు, ఇరిగేషన్ ఎఇ అనూష, తెలిపారు. తాళ్లరేవు డిస్ట్రిబ్యూటరీ కమిటీ పరిధిలో ఇంజరం, పి.మల్లవరం, నీలపల్లి, కోరంగి, లచ్చిపాలెం, పోలేకుర్రు, జగన్నాథగిరి డిస్ట్రిబ్యూటరీ కమిటీ పరిధిలోని పటవల సంఘాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారని తెలిపారు. ఆయా నీటి సంఘాల పరిధిలోని హెడ్ క్వార్టర్లలో పలు పాఠశాలలలో ఓటింగ్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మండలంలో 11,118 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పెద్దాపురం మండల పరిధిలో నీటి సంఘాల ఎన్నికలు ఈ నెల 14న నిర్వహిస్తామని తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి తెలిపారు. నామినేషన్ల స్వీకరణ, కమిటీ సభ్యుల ఎన్నిక, ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుందన్నారు. మండల పరిధిలో 8 చెరువులకు, 5 ఏలేరు కాలువలు, 2 పుష్కర కాలువలకు సంబంధించి 15 నీటి సంఘాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 15,780 మంది ఓటర్లు ఉన్నారన్నారు.

పలువురికి మాజీ ఎంపీ గీత పరామర్శ

ప్రజాశక్తి – యు.కొత్తపల్లి



మృతిరాలి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న గీత

ఇటీవల కాలంలో అకాల మరణం చెందిన బాధిత కుటుంబాలను కాకినాడ మాజీ ఎంపీ వంగా గీత గురువారం పరామర్శించారు. ఉప్పాడ గ్రామానికి చెందిన కోటి రామలింగేశ్వరరావు, ఎస్ఇజడ్ కాలనీలో నివాసం ఉంటున్న ఎంపిటిసి మాజీ సభ్యుడు రాయుడు సత్తిబాబు తల్లి మతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె వెంట వైసిపి నాయకులు రావు చిన్నారావు, ఆనాల సుదర్శన్, కె.శ్రీను, జ్యోతుల బాబులు, తదితరులు పాల్గొన్నారు.

చేబ్రోలులో సినిమా షూటింగ్ సందడి

ప్రజాశక్తి – గొల్లప్రోలు



క్లాప్ కొడుతున్న మర్రెడ్డి శ్రీనివాస్

మండలంలోని చేబ్రోలు గ్రామంలోని రామాలయం వద్ద గురు వారం 'పిఠాపురంలో అలా మొదలైంది' సినిమాకి జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ నటుడు రాజేంద్రప్రసాద్‌పై క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా మర్రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ చొరవతో సినిమా షూటింగ్‌లు మన నియోజక వర్గంలో జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున షూటింగ్ చూసేందుకు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

16న 'ఉపాధి' బహిరంగ సభ

ప్రజాశక్తి – పెద్దాపురం


స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 16వ తేదీ ఉదయం 10 గంటలకు ఎంపిడిఒ కె.శ్రీలలిత అధ్యక్షతన ఉపాధి హామీ పథకం పనుల సామాజిక తనిఖీ బహిరంగ సభ జరుగుతుదని ఇన్‌ఛార్జి ఎపిఒ డి.సుధీర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ సభలో డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొంటా రన్నారు. నవంబరు 29 నుంచి మండలంలో జరిగిన ఉపాధి పనుల తనిఖీలు, వేతనాలు వంటివాటిపై ఈ నెల 14 వరకు తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. 23 గ్రామాలకు సంబంధించి ఈ పరిశీలన రిపోర్టుపై ఈ నెల 16న బహిరంగ సభ ఉంటుందన్నారు.

నిబంధనల ప్రకారం సేవలు అందించాలి

ప్రజాశక్తి – కాజులూరు

ప్రభుత్వం నిబంధనలను అనుసరించి మీసేవ కేంద్రాల నిర్వహకులు సేవలు అందించాలని ఎంపిడిఒ జె.రాంబాబు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన మీసేవ కేంద్రాల నిర్వాహకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధన మేరకే మీసేవ కేంద్రాలు సేవలు అందించాలని, గత ప్రభుత్వం అందించిన స్టేషనరీ సామగ్రిని నిలుపుదల చేసి గ్రామ సచివాలయాల్లో గాని మండల పరిషత్ కార్యాలయాలు కానీ అందించాలని తెలిపారు. గతంలో అందించిన సామగ్రితో ఎవరైనా నిర్వాహకులు పని చేసినట్టైతే వారిపై చట్టపైరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో మీసేవ నిర్వాహకులు రవికుమార్, నక్షత్ర శేఖర్ ,నేతి భగవాన్, బాపిరాజు, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



బినామీలకు ధారాదత్తం చేసిన ఘనత జగన్‌దే : వర్మ

ప్రజాశక్తి – కాకినాడ



మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ వర్మ

తుపాకులతో బెదిరించి కాకినాడ సెజ్, సీపోర్టులను వాటాలుగా విభజించి మాజీ సిఎం వైఎస్ జగన్ తన బినామీలకు ధారాదత్తం చేశారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎన్.వర్మ ఆరోపించారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాకినాడ సెజ్, సీపోర్ట్ గురించి కూటమి ప్రభుత్వంపై వైసిపి నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన ఖండించారు. టిడిపి ప్రభుత్వ పాలనలో రైతులకు ఏ విధంగా న్యాయం చేసిందో, చేయనుందో తెలియజేసేందుకు వైసిపి నేతలు దాడిశెట్టి రాజా, వంగా గీత, కురసాల కన్నబాబులకు ఛాలెంజ్ చేశానని, అయినా వారు దాన్ని స్వీకరించలేదన్నారు. సెజ్ రైతులకు ఎకరాకి రూ.10 లక్షలు పరిహారం ఇస్తే చాలని అప్పటి మంత్రి రాజా సమక్షంలో జిఒను విడుదల చేశారని, ప్రస్తుతం దానిపై ఆయన గగ్గోలు పెట్టడం ఏంటని ప్రశ్నిం చారు. సెజ్ రైతుల భూములను దాడిశెట్టి లాంటి వారు చాలామంది దోచుకున్నారని, వారందరినీ వెలికి తీస్తానని వర్మ చెప్పారు. యనమల రామకృ ష్ణుడు మంత్రిగా ఉన్న సమయంలో అమ్మిన భూములకు సుమారు 8 వేల ఎకరాలకు రూ.160 కోట్లు ఇచ్చిన ఘనత అప్పటి సిఎం చంద్రబాబుదేనని అన్నారు. రైతుల పక్షపాతిగా కూటమి ప్రభుత్వం ఉంటుందని, త్వరలోనే రైతులకు పరిహారం ఇచ్చేం దుకు కమిటీ ఏర్పాటు చేసి దోషులను శిక్షించి రైతుల కు న్యాయం చేస్తామన్నారు. అలాగే అరవిందో కాలు ష్యం నుంచి మత్స్యకారులను ఆదుకుంటామని చెప్పా రు. సెజ్, సీపోర్ట్ ఏ విధంగా జగన్ అండ్ గ్యాంగ్ దక్కించుకున్నారో తాను చెప్పేందుకు వర్మ సిద్ధమ న్నారు. ఐదేళ్ల మంత్రిగా రాజా నిద్రపోయి నేడు రైతు లపై కపట ప్రేమ, కన్నీళ్లు కార్చడం రైతులు గ్రహించాలని చెప్పారు. ఈ సమావేశంలో పట్టభద్రుల నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, టిడిపి నాయకులు సత్యానంద రెడ్డి, సూరిబాబు, దావీదు పాల్గొన్నారు.



దుంపతోటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

ప్రజాశక్తి – పెద్దాపురం

కర్ర పెండలం దుంప రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించటం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ డి.జగన్నాథం అన్నారు. గురువారం మండల పరిధిలోని కట్టమూరు, జె.తిమ్మాపురం గ్రామాల్లో కర్ర పెండలం దుంప చేలను హార్టికల్చర్ రీఛార్జ్ హెచ్‌ఆర్‌ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ జానకి, ఐసిఎఆర్‌సిటిసిఆర్ఐ శాస్త్రవేత్త పి.ప్రకాష్‌లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ర పెండలం దుంప సాగులో విత్తనం ఎంపికే కీలకమన్నారు. సాగు తొలి దశలో మేలైన విత్తనాల ఎంపిక ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. శాస్త్రవేత్తలు సూచించిన విత్తనాలను ఎంపిక చేసుకోవాలన్నారు. అనంతరం పట్టణంలోని శ్రీ గోపాల్ స్టార్చ్ మిల్లును సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ సిబ్బంది సిహెచ్.విజయదుర్గ, కె.అమృతవర్షిని, కె.మంగాజ్యోతి, కర్ర పెండలం దుంప రైతులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు



దాడిపై ఫిర్యాదు చేస్తున్న కోనపాపపేట గ్రామస్తులు

దాడి చేశారంటూ బాధితుల ఫిర్యాదు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

తమపై జనసేన నాయకులు దాడి చేశారని గురువారం కోనపాపపేట గ్రామస్తులు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. సముద్ర తీరంలో వేసిన పైప్‌లైన్లు తొలగించాలని మత్స్యకారులంతా ఆందోళన చేస్తున్నామని, అయితే కొందరు జనసేన నాయకులు అరబిందో యాజమాన్యంతో కుమ్మక్కై, డబ్బులు తీసుకున్నారని, ఇదే అంశంపై గురువారం గ్రామంలోని రామాలయం వద్ద గురువారం ఉదయం చొక్కా పేతురు, చొక్కా ప్రకాష్‌లు జనసేన పార్టీకి చెందిన నాయకులు పల్లేటి బాపన్న దొర, నాగేశ్వరరావు, శ్రీను, దారకొండ, రాజు, మరికొందరు నిలదీశారని అన్నారు. దీంతో వారు తమపై దాడి చేసి గాయపర్చారని, బాధితులను కాకినాడకు తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. జనసేన నాయకులు గుండాలుగా ప్రవర్తిస్తున్నారని, వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారిని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఎస్ఐ వెంకటేష్ మాట్లాడుతూ బాధితులు, గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.



కేసు వివరాలు వెల్లడిస్తున్న సిఐ శ్రీనివాస్

దాడి కేసులో ఇద్దరి అరెస్టు

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం విద్యార్థులపై దాడికి పాల్పడిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు సిఐ జి.శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 9వ తేదీ రాత్రి 11.30గంటల సమయంలో ఇద్దరి వ్యక్తులు మద్యం తాగి వసతి గృహంలో చొరబడ్డారు. 8, 9, 10 తరగతి చదివే విద్యార్థులు గదుల్లోకి వెళ్ళి వారిని భయభ్రాంతులకు గురి చేసి, బీరు బాటిళ్లు పగలగొట్టి వారిని చంపుతానని బెదిరించి రూ.540 లాక్కునిపోయారన్నారు. విషయం తెలుసుకున్న వార్డెన్ వెంకట్రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. తమ విచారణలో రథాలపేటకు చెందిన గంగాధర్, కుమారపురానికి చెందిన దయానంద్ ఈ దాడికి పాల్పడ్డారని, వారిద్దరని అరెస్టు చేసినట్లు తెలిపారు. అవసరమైతే అటువంటి వ్యక్తులను అరెస్టు చేసి రౌడీషీట్లు తెరుస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ మణికుమార్ పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు

ప్రజాశక్తి - శంఖవరం

మద్యం తాగి వాహనం నడుపుతున్న డ్రైవర్‌కు జైలు శిక్ష పడినట్లు అన్నవరం ఎస్ఐ హరిబాబు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం ప్రత్తిపాడు వైపు నుంచి అన్నవరం వస్తున్న లారీని ఆపి డ్రైవర్‌ను బ్రీతింగ్ ఎనలైజర్‌తో తనిఖీ చేశారు. మద్యం తాగినట్లు నిర్ధారణ కావడంతో ప్రత్తిపాడు కోర్టులో డ్రైవర్‌ను హాజరు పరిచగా న్యాయమూర్తి 15 రోజులు జైలు శిక్ష విధించారని తెలిపారు.



బెల్లపు ఊటను ధ్వంసం చేస్తున్న అధికారులు

600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తూర్పుపాకలు గ్రామంలో గురువారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ అర్జునరావు తెలిపారు. ఈ దాడులకు సంబంధించి ఒకరిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి- గోకవరం

పురుగుల మందు తాగి వ్యక్తి మతి చెందిన సంఘటన గోకవరంలో చేసుకుంది. స్థానికులు కథనం ప్రకారం మండల కేంద్రమైన గోకవరం డ్రైవర్స్ కాలనీకి చెందిన కాళ్ల మల్లి రాజు (30) కుటుంబ కలహాల కారణంగా గురువారం తెల్లవారుజామున తన ఇంటి వద్ద ఉన్న పురుగు మందు తాగాడన్నారు. కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటిన గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స చేసి రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లాలని రిఫర్ చేశారన్నారు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి ప్రైవేటు వాహనంలో తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడాన్నారు. దీంతో కుటుంబ సభ్యులు ఆగ్రహించి గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్లనే మల్లి రాజు మతి చెందాడని ఆసుపత్రి ఎదుట మృతదేహంతో ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న రాజమహేంద్రవరం డిసిహెచ్ఎస్ పద్మశ్రీ రాణి ఆసుపత్రికి వచ్చి పోలీసులతో చర్చించారు. మృతుని చావుకి కారణమైన పరిస్థితులను సిసి ఫుటేజ్ ద్వారా తెలుసుకొని దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో మృతుని కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు.

యానాం వార్తలు



మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

పేదలకు నష్టపరిహారం చెల్లించాల్సిందే...

ప్రజాశక్తి - యానాం

రిలయన్స్, ఒఎన్‌జిసి సంస్థల నుంచి మత్స్యకారులకు ఇస్తున్న పరిహారం మాదిరిగా అర్హులైన అన్ని వర్గాల పేద ప్రజలకు పరిహారం చెల్లించాలని కాంగ్రెస్ నాయకులు ములగపాటి ప్రసాద రాజు, దున్నా చక్రవర్తి, చీకట్ల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చమురు సంస్థల వల్ల అన్ని వర్గాల ప్రజలకు నష్టం కలిగినప్పటికీ ఎటువంటి పరిహారం చెల్లించడం లేదన్నారు. ఎస్‌సి భూములలో చమురు సంస్థల పనులు చేపట్టిన నామమాత్రంగా నష్ట పరిహారం చెల్లించడం తప్ప ఏ ఒక్క ఎస్‌సి రైతుకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించడం లేదన్నారు. గ్రామాల అభివృద్ధికి గానీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు గాని అంతంత మాత్రమే ఉన్నాయన్నారు. అధికారంలో ఉన్న నాయకులు సరైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. 5229 మంది మత్స్యకారులకు మాత్రమే ఈ పరిహారం చెల్లిస్తున్నారని అన్నారు. పారిశుద్ధ్యం మెరుగుపరచాలని, 643 డ్వాక్రా గ్రూపులకు కుట్టు మిషన్లు, గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. పారిశుధ్యకార్మికులకు డ్రెస్ కోడ్, మెడికల్ కిట్లు ఇవ్వాలన్నారు. ఉచిత వైద్య శిబిరాలు ఆయా సంస్థలే నిర్వహించాలని డిమాండ్ చేశారు.

చదరంగం న్యాయ నిర్ణేతల పరీక్షలో ప్రతిభ

ప్రజాశక్తి - యానాం

రాజమహేంద్రవరంలోని ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన సీనియర్ నేషనల్ చదరంగం న్యాయ నిర్ణేతలు పరీక్షలో యానాం ప్రాంతానికి చెందిన ఓలేటి తేజ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. సుమారు 73 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరు కాగా అందులో 21 మంది ఉత్తీర్ణులు అయ్యారు. పుదుచ్చేరి స్థాయిలో యానాం నుంచి పాల్గొని 4వ స్థానంలో నిలిచారు. పరీక్షలలో ప్రతిభ చాటిన తేజని యానాం పెద్దిరెడ్డి కాలనీకి చెందిన గ్రామస్తులు అభినందించారు.



అగ్ని ప్రమాదానికి గురైన ఇంటిని పరిశీలిస్తున్న మల్లాడి కృష్ణారావు

బాధితులకు రూ.5 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - యానాం

ఫెంగల్ తుపానుకు తీవ్రంగా నష్టపోయిన బాధిత కుటుంబాలకు పుదుచ్చేరి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ఈ మేరకు గురువారం యానాం నియోజకవర్గంలో (ఎపిఎల్, బిపిఎల్) ప్రతి రేషన్ కార్డు దారులకు రూ.5 వేలు చొప్పున బ్యాంక్ ఖాతాలో జమ చేసినట్లు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. బ్యాంకు ఖాతాలో సొమ్ము జమ కాకపోతే ఎంఎల్ఎ కార్యాలయాన్ని గాని, సంబంధిత అధికారులను గాని సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా యానాం ప్రజల తరపున కూటమి ప్రభుత్వ నాయకులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

పలువురి కుటుంబాలకు మల్లాడి పరామర్శ

ప్రజాశక్తి - యానాం

ఇటీవల కాలంలో మృతి చెందిన, ఇతర సమస్యలతో బాధపడుతున్న పలువురి కుటుంబాలను పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు గురువారం పరామర్శించారు. స్థానిక కనకాల పేటలో అనారోగ్యంతో మృతి చెందిన ఐఆర్ బి కానిస్టేబుల్ కనకాల లోవరాజు మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసీ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన కోన వెంకన్నబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అగ్ని ప్రమాదానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇటీవల మృతి చెందిన కనకాల లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను మల్లాడి పరామర్శించారు.

వికలాంగురాలిపై అత్యాచార యత్నం

ప్రజాశక్తి -కరప

కరప మండలం వేములవాడలో మానసిక వికలాంగురాలిపై అత్యాచార యత్నం జరిగింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కరప ఎస్ఐ సునీత తెలిపిన వివరాల మేరకు వేములవాడకు చెందిన మహిళకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె మానసిక వికలాంగురాలు. ఆమె భర్త ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌కు వలస వెళ్లాడు. ఆమె కేటరింగ్ పని చేస్తూ పిల్లలను పోషిస్తోంది. ఈనెల 11వ తేదీ సాయంత్రం ఆమె కేటరింగ్ పనికి వెళ్లింది. రాత్రి 9 గంటల సమయంలో ఆమె కుమారుడు అదేగ్రామంలో ఉంటున్న పిన్ని ఇంటికి బయలుదేరాడు. ఈ సమయంలో గ్రామానికి చెందిన మట్టపర్తి వీరబాబు అతన్ని ఆపి సినిమాకు వెళ్దాం అని అడిగాడు. తన అక్క ఒక్కర్తే ఇంట్లో ఉందని, పిన్ని పిలుచుకురావడానికి వెళ్తున్నాని చెప్పాడు. అనంతరం కొంత సేపటికి పిన్నితో కలిసి ఇంటికి వచ్చాడు. తలుపులు వేసి ఉండటంతో గట్టిగా కొట్టారు. వీరబాబు తలుపులు తీసి అక్కడ నుండి పారిపోయాడు. ఈ ఘటనపై బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ టి.సునీత కేసు నమోదు చేశారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం కాకినాడ ఆసుపత్రికి తరలించారు.

ధాన్యం కొనుగోలుకు మిల్లర్లు సహకరించాలి

ప్రజాశక్తి - అమలాపురం

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించడంలో ప్రభుత్వానికి అన్ని విధాల సహకరించాలని జెసి టి.నిషాంతి మిల్లర్లను కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లాలోని మిల్లర్ల యజమాన్యాలతో సమావేశం నిర్వహించి గోనెసంచులు సరఫరా, హమాలీల అందుబాటు, మిల్లుల వద్ద ధాన్యం అన్లోడింగ్‌లో జాప్యాలు, కనీస గిట్టుబాటు ధరల కల్పన అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిల్లర్లు రైతాంగానికి మంచి నాణ్యమైన గోనె సంచులు సరఫరా చేయాలని సూచించారు. ధాన్యం లోడుతో మిల్లులకు చేరే వాహనాలు అన్లోడింగ్ లో జాప్యాలు వివరించాలన్నారు. హమాలీలను వంతుల వారీగా 24/7 నియమించుకోవాలని సూచించారు. అన్లోడింగ్‌లో జాప్యాలకు పాల్పడే మిల్లర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యానికి ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు ఇప్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతుల నుండి ఫిర్యాదులు మిల్లర్లపై వస్తే సహించేది లేదని ఆమె మిల్లర్లకు సూచించారు. ప్రభుత్వ ధాన్యం యొక్క తేమ శాతాన్ని కొంతమేర సడలించామన్నారు. తేమ శాతం రైతు సేవా కేంద్రంలో నమోదు కాబడిందే ఫైనల్ అని ఆమె స్పష్టం చేశారు. తేమ శాతం పేరున మిల్లర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎటువంటి తరుగులు ధాన్యం కొనుగోలు సందర్భంలో రైతులకు విధించరాదని ఆమె సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను మిల్లర్లు తప్పనిసరిగా ఆచరిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. సిఎంఆర్ బియ్యం డెలివరీ గొడౌన్ల వద్ద జాప్యాన్ని నిలువరించాలన్నారు.

నీటి సంఘాల ఎన్నికలపై ఎంఎల్ఎ సమీక్ష



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ దాట్ల సుబ్బరాజు

ప్రజాశక్తి - తాళ్లరేవు

త్వరలో జరగనున్న నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలపై ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మండలంలోని ఆయా సంఘాల పరిధిలోని రైతులు, కూటమి నాయకులతో జరిగిన సమావేశంలో పలు సంఘాలకు ఆయా అభ్యర్థులను ప్రతిపాదించారు. నీలపల్లి నీటి సంఘం జనసేనకు కేటాయించారు. ఈ మేరకు ఇంజరం నీటి సంఘం అధ్యక్షునిగా వేగేశ్న భాస్కర రాజును ఏకగ్రీవంగా ప్రతిపాదించారు. లచ్చిపాలెం నీటి సంఘానికి సంబంధించి నీటి సంఘం మాజీ అధ్యక్షులు కాలా గణపతి, దాసరి వెంకట రెడ్డి పోటీ పడగా ఈ దఫా వెంకటరెడ్డికి అవకాశం కల్పిస్తున్నట్లు ఎంఎల్ఎ తెలిపారు. నీలపల్లి నీటి సంఘానికి సంబంధించి ధూళిపూడి గోవిందరావు పేరును జనసేనతోపాటు పలువురు రైతులు ఏకగ్రీవంగా ప్రతిపాదించారు. కోరంగికి సంబంధించి సాయిరాజు ప్రెసిడెంట్‌గా యేరుపల్లి వీరన్న వైస్ ప్రెసిడెంట్‌గా ప్రతిపాదించారు. గతంలో కోరంగి నీటి సంఘం అధ్యక్షునిగా పని చేసిన పెసింగి ఈశ్వరరావు తనకు మరోసారి అవకాశం కల్పించాలని తన మద్దతు దారులతో కోరగా, రాబోయే రోజుల్లో అవకాశం ఇస్తానని ఎంఎల్ఎ స్పష్టం చేశారు. పోలేకుర్రు నీటి సంఘం అధ్యక్షునిగా అల్లూరి రామకృష్ణరాజును ఏకగ్రీవంగా రైతులు ప్రతిపాదించారు. పి.మల్లవరం అధ్యక్షులుగా ఉంగరాల కృష్ణ, మొగలతుర్తి బ్రహ్మం పోటీ పడుతుండగా ఈ చర్చను వాయిదా వేశారు. జగన్నాథగిరి ఇరిగేషన్ సెక్షన్ పరిధిలో ఉన్న మండలంలోని పటవల నీటి సంఘానికి సంబంధించి పటవల టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు భజన సత్తిబాబు, అదే పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు కొత్తూరు కాశీ ఈశ్వరుడు పోటీ పడడంతో ఈ ఎన్నిక రసవత్తరం అయింది. దీనిపై ఎంఎల్ఎ మాట్లాడుతూ డిసి ఛైర్మన్ పదవి రామచంద్రపురం నియోజకవర్గంలోని కాజులూరు మండల పరిధిలో ఉండడం వల్ల మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. పటవల నీటి సంఘం అధ్యక్షుడు ప్రతిపాదన వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

పలువురికి మాజీ ఎంఎల్ఏ పొన్నాడ పరామర్శ

ప్రజాశక్తి - తాళ్ళరేవు



నివాళులర్పిస్తున్న మాజీ ఎంఎల్ఏ పొన్నాడ

మండలంలో పలువురు నాయకులను మాజీ ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ గురు వారం పరామర్శించారు. మాతృవియోగంతో బాధ పడుతున్న మండల వైస్ ఎంపిపి ధూళిపూడి నాగేంద్ర ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఎంపిటిసి సభ్యులు పోతుల రత్నకుమారి, నాయకులు పెసింగి వర్మ, చినబొడ్డుకి చెందిన నూకరాజు, పాతకోరంగి ఎస్ఎంసి ఛైర్మన్ లోవరాజు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, కాట్రేనికోన జడ్‌పిటిసి నేల కిషోర్, మండల పార్టీ అధ్యక్షులు కాదా గోవింద్ కుమార్, అంకాడి అంజిబాబు, కొపనాతి నాగరాజు, సర్పంచులు పెయ్యల మంగే ష్, వెంటపల్లి నూకరాజు, ఎంపిటిసి సభ్యులు గుత్తుల శ్రీనివాస్, నాయకులు దున్నా శ్రీకాంత్, కాశి లక్ష్మణ స్వామి, దడాల జగదీష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

50 వసంతాల సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పెద్దాపురం



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు, ప్రజలు

ఈ నెల 14, 15 తేదీలలో హైదరాబాదులో జరిగే అరుణోదయ సాంసక్కృతిక సమాఖ్య 50 వసంతాల సభను జయప్రదం చేయాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక 1వ వార్డు పరిధి దమ్ముపేటలో దీనికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వీరాంజనేయులు మాట్లాడుతూ అరుణోదయ సాంస్కృతీ సమాఖ్య చరిత్రను వివరించారు. ప్రజా ఉద్యమాలలో అరుణోదయ పాత్రను, సమాజంలో తీసుకువచ్చిన చైతన్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఆర్‌సిఎస్ నాయకులు దేశెట్టి సురేష్, దుంగపల్లి సూర్యనారాయణ, కోట వీరబాబు, పిల్లి దుర్గ, వెంకయ్యమ్మ, అప్పల నరసమ్మ, కుమారి పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అండగా ఉంటాం



లోగోను ఆవిష్కరిస్తున్న కూటమి నాయకులు

ప్రజాశక్తి - పిఠాపురం

నియోజకవర్గంలోని జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎన్.వర్మ, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని నరసింగపురం రోడ్డులో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ పిఠాపురం ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన వర్మ, మర్రెడ్డి శ్రీనివాస్ లోగోను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజాభివృద్ధి కోసం జర్నలిస్టులు ఎంతో శ్రమిస్తుంటారన్నారు. నిత్యం కుటుంబాలను కూడా వదిలి విధి నిర్వహణలో ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నిలిస్తారన్నారు. విపత్కర పరిస్థితుల్లో సైతం వార్తల సేకరణకు ఎంతో శ్రమిస్తారన్నారు. అటువంటి వారికి స్థానికంగా ఇళ్ల స్థలాలు ఇప్పిచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఇన్‌ఛార్జి వంగా గీత, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నిరుపేదల కోసమే ట్రస్ట్ ఏర్పాటు : ముదునూరి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు



సభలో మాట్లాడుతున్న ముదునూరి

నియోజకవర్గంలో నిరుపేదల కోసమే ముదునూరి మురళీకృష్ణంరాజు చారిట్రబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశామని ట్రస్ట్ ఛైర్మన్ ముదునూరి మురళీకష్ణంరాజు అన్నారు. నియోజకవర్గంలో పేదలను, పేద విద్యార్థులను ట్రస్టు తరుపున ఆదుకుంటామన్నారు. ప్రత్తిపాడులో ఏర్పాటు చేసిన ఈ ట్రస్టును గురువారం చిన్న జీయర్‌స్వామి ప్రారంభించి మాట్లాడారు. సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముదునూరి ట్రస్ట్ ముందుండాలన్నారు. కష్టాల్లో ఉన్న నిరుపేదలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వల దొరబాబు, కర్రి పాపారాయుడు, బొల్లు నాగేశ్వరరావు, మాగాపు శివ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం మీసేవ కేంద్రాలు నిర్వహించాలి

ప్రజాశక్తి - పెదపూడి



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ

మీ సేవ కేంద్రాలు నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ ఎం.సత్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మీసేవ కేంద్రాల నిర్వహకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సేవ కేంద్రాలు గత ప్రభుత్వంలో వినియోగించిన ఐ సెక్యూరిటీ ఫారాలు ఉపయోగించకూడదన్నారు. మీసేవ నిర్వాహకులు ఆ ఫారాలు ఒకసారి పున్ణపరిశీలించుకోవాలన్నారు. ఈ సమావేశంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONBLE SENIOR CIVIL JUDG AT PITHAPURAM
I.A.No 679/2024, I.A.No680/2024, I.A.No.681/2024 in I.A.No 423/2023. in O.S.No. 318/2017

Between:-
Komakula Ramalakshmi
-Petitioner / Plaintiff
and
Bandarau Sathiveerraju and other's
Proposed Parties / Respondents Defendants

To
R19) Katta Krishna Kumari w/o Katta Nageswaras and Dlo Udatha Satyanarayana, Aged 42 years Rlo Rajamahedaravaram
Proposed Parte / Respondent

పై నెంబరు పిటీషనులో 19వ ప్రపోజ్డ్‌పార్టీ/రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం I.A.No 679/2024, I.A.No.680/2024, I.A.No.681/2024 in I.A. No. 423/2023. in O.S.No. 318/2017,లో ఎన్నిసార్లు నోటీసులు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.**02-01-2025** సం॥తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం **10.30** ని॥లకు పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషన్‌లో మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Pasupuleti S.V.S.Bhushanam
Advocate,Kakinada
Cell.9948271983



హిజ్రాలకు నూతన దుస్తులు అందజేస్తున్న పాస్టర్లు

ఘనంగా క్రిస్మస్ వేడుక

ప్రజాశక్తి - కరప

మండలంలోని గొర్రిపూడి గ్రామంలోని జీసస్ ప్రేయర్ టవర్ చర్చ్‌లో హిజ్రాలు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం ఈ కార్యక్రమానికి చర్చి అధ్యక్షులు రెవరెండ్ జి. జాన్ ప్రసాద్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రెవరెండ్ జాన్ ప్రసాద్ హిజ్రాలకు నూతన వస్త్రాలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కటకంశెట్టి ప్రభాకర్, పెంకే శ్రీనివాస్‌బాబా, యంగ్ మైండ్ వ్యవస్థాపకులు వాకాడ వెంకటరమణ, జనసేన మహిళా నాయకురాలు బట్టు లీల పాల్గొన్నారు.

ఆర్చరీ పోటీలకు పిఠాపురం యువకుడు

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణానికి చెంది న పి.కృష్ణ జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక అయ్యినట్టు కోచ్ పి.లక్ష్మణ రావు గురువారం ఒక ప్రకట నలో తెలిపారు. రాజమహేం ద్రవరంలోని నన్నయ యూనివర్సిటీలో జరిగిన ఇంటర్ కాలేజీ ఆర్చరీ పోటీలలో సిబిఆర్ కాలేజీలో చదువుతున్న కృష్ణ ఇండియన్ రౌండ్ వ్యక్తిగత ఆర్చరీ ఈవెంట్లో రజిత పథకం సాధించారన్నారు. ఈనెల 24 నుంచి 27 వరకూ ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో జరుగుతున్న జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొంటాడు..

గద్దర్ పురస్కారం అందుకున్న యేసురత్నం

ప్రజాశక్తి - గండేపల్లి

గద్దర్ జాతీయ జీవిత సాఫల్య పురస్కారాన్ని రత్నం ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, మండలంలోని మురారికి చెందిన దార యేసురత్నం అందుకున్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా గన్నవరంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ, గద్దర్ కుమార్తె, తెలంగాణ సాంస్కృతిక సారథి వెన్నెల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. బడుగు బలహీన వర్గాల కోసం వారు చేస్తున్న కృషికి ఈ అవార్డును అందించారు. మమత స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమితి వ్యవస్థాపకులు కోరుకొండ జాన్, శ్రీశ్రీ కళావేదిక డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు బివివి.సత్యనారాయణ, మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి, జడ్‌పిటిసి సభ్యులు ప్రసన్నకుమార్, ఎంఎంసి మాజీ ఛైర్మన్ అరిగెల బలరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, VIPPARTHI VISHNU KUMAR, S/o. Vipparthi Dana Sarweswara Rao, D.No. 22-5-18, Veerabhadrapuram, Rajahmundry Urban, E.G.Distrct, PIN: 533105, A.P. I have changed my name from **VISHNU KUMAR VIPPATHI** (Old Name) to **VIPPARTHI VISHNU KUMAR** (New Name). Hence forth Iam being called **VIPPARTHI VISHNU KUMAR,** S/o. Vipparthi Dana Sarweswara Rao, for all purpose.

టెన్త్ క్లాస్ మార్క్ మెమో పోయింది

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం, శంకరాయిగూడెం గ్రామానికి చెందిన సవరపు ఆనందరావు కుమార్తె సవరపు దుర్గ భవాని అను నేను **ది.20-11-2024న** పదవతరగతి మార్కుల మెమో కవరుతో మా గ్రామం శంకరాయిగూడెం నుండి జిరాక్సులు తీయించుకునేందుకు అయినవిల్లి వచ్చేసరికి నా ఒరిజినల్ **10వ తరగతి** మార్కుల మెమో గల కవరు మార్గం మధ్యలో పడిపోయినది. ఎంత వెతికిన దొరకలేదు నా మార్కుల లిస్టు **రోల్ నెం. 1009130168** కావున ఎవరికైనా దొరికినయెడల కింది అడ్రస్‌కు తెచ్చి ఇవ్వగలరు

సవరపు దుర్గాభవాని
తండ్రి ఆనందరావు, శంకరాయిగూడెం గ్రామం,
డోర్‌నెం.4-78, అయినవిల్లి మండలం.

దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, నభీపేటకు చెందిన తాడిమళ్ళ మంగమ్మ, W/o.వెంకటేశ్వరరావు అను నా యొక్క ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. దస్తావేజు నెం.235/1995 ది.14-02-1995 సం॥రం తేదీన పోతవరం గ్రామం తాలుక సర్వేనెం.706/1బి రులో చ.గ.0.60 సెంట్లు భూమి. నేను ది.10.05.2024 తేదీన నా ఒరిజినల్ దస్తావేజులు తీసుకొని ఆటోలో నభీపేట నుండి నల్లజర్ల సెంటరుకి వెళ్లుచుండగా దారిమధ్యలో పడిపోయినవి. ఎవరికైన దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

తాడిమళ్ళ మంగమ్మ, W/o.వెంకటేశ్వరరావు
నభీపేట, నల్లజర్ల మండలం,
తూర్పుగోదావరి జిల్లా,

ఒరిజినల్ లింక్ దస్తావేజు పోయినది

చల్లా ఝాన్సీ, D/o. (లేటు) రాంబాబు, డో.నెం. 1-318, చర్చ్ వీధి, రాజవోలు, రాజమండ్రి రూరల్, తూర్పుగోదావరి జిల్లాలో నివసిస్తున్న మా అమ్మగారి పేరున గల **ఒరిజినల్ లింక్ దస్తావేజు నెం. 1689/2008, Dt. 28-05-2008, కడియం** సబ్‌రిజిస్ట్రర్ గారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ లింక్ దస్తావేజు **ది. 1-12-2024వ తేదీన** నేను నా ఇంటి నుండి ఆనాల వెంకట అప్పారావు రోడ్డు వద్ద జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా పడిపోయినది. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

చల్లా ఝాన్సీ
D/o. (లేటు) రాంబాబు, డో.నెం. 1-318
రాజవోలు, రాజమండ్రి రూరల్
తూ॥గో॥జిల్లా, సెల్: 8639247848

IN THE COURT OF THE 1ST ADDITIONAL JUNIOR CIVIL JUDGE: TIRUPATI
O.S.No. 1296/2022

Bank of Baroda, Annamaiah Circle Branch, rep by its Chief Manager, Tirupati ...Plaintiff
V/s
M/s Bharathi Entreprises, rep by its prop A.Srimani Bharathi ...Defendants

SUIT SUMMONS TO DEFENDANTS NO.1 AND 2

D1)M/s Bharathi Entreprises, rep by its prop, A.Srimani Bharathi W/o Ramesh Raju,
D2) A.Srimani Bharathi, W/o Ramesh Raju Both are doing business at D.No.13-1-29, Ramalayam Street, P.K.Lay-Out, Tirupati
And Also: C/o Manigaru Morapudi, Pidimgoyye, Rajamahendravaram Rural, East Godavari Dist.,
And Also: R/o D.No.406, Sridevi Apartments, D.R.Mahal Road, Tirupati, Tirupati District.

The Plaintiff filed the above suit for recovery of amount Rs.5,57,143.00 against both of you (the defendants 1 & 2). The above case is posted to 19.12.2024 at 10.30 A.M. in the above court for your appearance and raise objections if any either in person or through your advocate otherwise the matter will be decided on the records available in the case.

Hearing Date: 19-12-2024
G.MADHUSUDHANA REDDY
Advocate for Plaintiff, Tirupati
Cell: 09440934263

ప్రకటన



కీ.శే. పితాని ఆదిలక్ష్మి గారు (లేటు)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం , కొమానపల్లి గ్రామ కాపరస్తులు పితాని వెంకటేశ్వరరావు S/o పితాని గంగిశెట్టి (లేటు)గారి కుమారుడు పితాని వెంకటేశ్వరరావు గారు వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా తల్లిగారు **పితాని ఆదిలక్ష్మి w/o గంగిశెట్టి** కొమానపల్లి గ్రామంలో మా ఇంటి వద్ద **ది.31-08-2023** సంవత్సరంలో మరణించారు. వీరి మరణం గ్రామ పంచాయతీలో నమోదుకాలేదు. ఏమైన అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

పితాని వెంకటేశ్వరరావు
S/o పితాని గంగిశెట్టి
డోర్ నెంబర్ 1-169, కొమానపల్లి గ్రామం
ముమ్మిడివరం మండలం, సెల్. 9398495677

గ్రామ పంచాయితీ కార్యాలయం, తాళ్ళరేవు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియ చేయునది ఏమనగా, తాళ్ళరేవు మండలం, తాళ్ళరేవు గ్రామ పంచాయితీ ఏరియాలోని సర్వే నెంబర్ : 363-1, నందు సుమారు ఎ 1.00 సెంట్లును కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి పూర్వానుమతి లేకుండా పంచాయితీ కి 10% సామాజిక స్థలం వదిలి పెట్టకుండా, పంచాయితీ కి మరియు ప్రభుత్వము వారికి చెల్లించవలసిన లే-అవుట్ ఫీజులు వగైరాలు చెల్లించకుండా మరియు ప్రాథమిక సౌకర్యాలు అయిన రోడ్‌లు, డ్రెయిన్‌లు, విద్యుత్ వగైరాలు ఏర్పాటు చేయకుండా ఏ విధమైన నియమ నిబంధనలు పాటించకుండా అనధికారికంగా ఇండ్ల స్థలములుగా విభజించి అమ్మకములు చేయుట మరియు కొనుగోలు చేయుట చట్ట ప్రకారము నేరమైయున్నవి. ఇది పూర్తిగా అనధికార లే-అవుట్ అయి ఉన్నది. కావున అటువంటి స్థలముల యందు భవన నిర్మాణములు చేసుకొనుటకు తాళ్ళరేవు గ్రామ పంచాయితీ నుండి ఏ విధమైన అనుమతులు మంజూరు చేయబడవనియు మరియు అనధికారకంగా ఇండ్ల స్థలములుగా విభజించుచున్న సంబందిత వ్యక్తుల పైన మరియు అనధికార కట్టడముల నిర్మాణము చేయువారి పైన చట్టపరమైన క్రిమినల్ చర్యలు చేపట్టి అందులకు అయ్యే నష్టం బాధ్యుల నుండి రాబట్టు బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సం/- **పంచాయితీ కార్యదర్శి**
తేది: 11-12-2024 గ్రామ పంచాయితీ - తాళ్ళరేవు